# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

తేది. 15-05-2025

సర్క్యులర్ నెం.17/2025

**డియర్ కామ్రేడ్స్,**

తేది. 29-04-2025న 3వ వేజ్ రివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా ఇప్పుడు మేనేజ్మెంట్ ఇచ్చిన స్కేల్స్ మరియు 2018లో ఇచ్చిన స్కేల్స్ పై సుదీర్ఘమైన చర్చ జరిగింది. దీనిలో ఇప్పటి స్కేల్లు అప్పటి స్కేల్లకన్నా తక్కువగావున్నట్లు గుర్తించారు. మ్యాగ్జిమమ్ పెంచనిచో స్టాగ్నేషన్లు పోవనే అభిప్రాయం అందరికీ వచ్చింది. కావున ఈ సమావేశంలో వేజ్ కమిటీలో ఇద్దరు కొత్త మెంబర్లు వచ్చారు. వారు వీటన్నింటినీ చూసిన తరువాత కొంత సమయం కావాలని కోరారు. అందువల్ల ఆ సమావేశము ఏ నిర్ణయం తీసుకోకుండా మే చివరి వారంలో తిరిగి సమావేశం కావాలని నిర్ణయించారు. ఇంకా తేది తెలియరాలేదు.

2) ట్రాన్స్ఫర్ పాలసీపై మేనేజ్మెంట్ అన్ని యూనియన్లు / అసోసియేషన్లను అభిప్రాయాలను అడిగింది. అందరు తెలియజేశారు. కానీ దీనిపై సుదీర్ఘమైన చర్చ జరుగుట లేదు. కావున ట్రాన్స్ఫర్ పాలసీ చివరి దశలో వున్నది. కానీ మన రాష్ట్రంలో కొందరు అధికారులు అతి ఉత్సాహంతో ట్రాన్స్ఫర్లు చేస్తామని ఉత్సాహం చూపుతున్నారు. ఇది సరికాదని సర్కిల్ మేనేజ్మెంట్కు, సర్కిల్ యూనియన్ తెలియజేసింది. ఎందుకంటే ఆల్ ఇండియా పాలసీకి వ్యతిరేకంగా ఏ నిర్ణయాలు తీసుకున్నా అవి కొత్త సమస్యలు సృష్టిస్తాయి. కావున అధికారులు సంయమనం పాటించాలని కోరుచున్నాము.

3) దేశంలో కేంద్ర కార్మిక సంఘాలు తేది. 20-05-2025న ఒక రోజు సమ్మెకు పిలుపునిచ్చాయి. దీని ముఖ్య ఉద్దేశం లేబర్ లాస్ను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేద్దామనే ఆలోచనలో వున్నట్లు తెలుస్తున్నది. మరియు ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయాలనే తలంపులో వున్నది. ఇది సరికాదని తెలియజేసినా కేంద్ర ప్రభుత్వం స్పందించుట లేదు. అందుకే కేంద్ర యూనియన్లు ఒక్క రోజు సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సార్వత్రిక సమ్మెకు మద్ధత్తుగా అదే విధంగా బి.ఎస్.ఎన్.ఎల్.లో వున్న ఎన్.ఎఫ్.టి.ఇ, బి.ఎస్.ఎన్.ఎల్. యూనియన్లు కూడా తేది. 20-05-2025 రోజున ఒక రోజు సమ్మెకు తేది. 03-05-2025న నోటీసు ఇచ్చాయి. దాంట్లో మన సమస్యలు కూడా చేర్చడం జరిగింది.

ఎ) చాలా కాలంగా పెండింగులో వున్న వేజ్ రివిజన్ను పరిష్కరించుట, బి.ఎస్.ఎన్.ఎల్.లో 2వ వి.ఆర్.ఎస్.ను తేకూడదని అదే విధంగా బి.ఎస్.ఎన్.ఎల్.లో ఖాళీగా వున్న 8,906 పోస్టులను భర్తీ చేయాలని, మరియు కొత్త ప్రమోషన్ పాలసీని తొందరలో నిర్ణయంచాలని కోరుతూ.... బి.ఎస్.ఎన్.ఎల్.లో చాలా చురుగ్గా జరుగుచున్న ప్రైవేటైజేషన్ను నిలుపుదల చేయాలని కోరడం జరిగింది. కావున తేది. 20-05-2025 న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతున్నాము. మరియు ఆందోళనా కార్యక్రమాలు చేయాలని కూడా కోరుచున్నాము.

4) తేది. 10-04-2025న నిజామాబాద్ జిల్లా వార్షిక సమావేశము బి.ఎస్.ఎన్.ఎల్. భవన్లోని కాన్ఫరెన్స్ హాల్లో కా॥ కేశవరావు గారి అధ్యక్షతన జరిగినది. మొదట మన సర్కిల్ అధ్యక్షులు అయిన కా॥ బి. సునితా గారు ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను ఎగురవేసి సమావేశమును ప్రారంభించారు. కా॥ మస్తానలీ గారు సమర్పించిన



Scanned With Scanner App Lite

వార్షిక నివేదిక మరియు జమా-ఖర్చులను సభ ఆమోదించింది. ఈ సమావేశాలకు డి.జి.ఎం. అడ్మిన్, శ్రీ విజయ్ కుమార్ ఐ.ఎఫ్.ఎ. గార్లు ముఖ్య అతిధులుగా హాజరైనారు. సర్కిల్ అధ్యక్షులు, కార్యదర్శి మరియు కా॥ హనుమంతరావు ఎ.సి.ఎస్. గార్లు కూడా హాజరై ప్రసంగించారు. ఏది ఏమైనా 3వ వేజ్ రివిజన్ పరిష్కరించబడలేదని సమావేశానికి హాజరైన సభ్యులు నిరసనలు తెలియజేశారు. స్టాగ్నేషన్ల మూలంగా గ్రూప్ సి & డి వారికి చాలా అన్యాయం జరుగుచున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్కిల్ అధ్యక్షులు, కార్యదర్శి, సహాయ కార్యదర్శి గార్లు ఎన్ని సమాధానాలు చెప్పినా సభ్యులు సంతృప్తి చెందలేదు. బోజన విరామం తర్వాత ఎన్నికలు జరుగగా, 2025-2027 సం॥లకు గాను కా॥ మస్తాన్ అలీ జిల్లా అధ్యక్షులుగా, కా॥ చంద్ర శేఖర్ జిల్లా కార్యదర్శిగా, మరియు ఇస్మాయిల్ ఖాన్ గార్లు జిల్లా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సమావేశాలకు స్నేహ, ఎ.ఐ.జి.ఇ.టి.ఒ.ఎ. మరియు సేవా బి.ఎస్.ఎన్.ఎల్. సంఘ నాయకులు హాజరై ప్రసంగించారు. కా॥ మస్తాన్ అలీ గారు నిజామాబాద్ జిల్లాలో ఎన్.ఎఫ్.టి.ఇ. యూనియన్‌ను ఎల్లవేళలా ముందుంచి నడిపించినారని వారు సహృదయులైన నాయకులని అందరు కొనియాడారు. కా॥ చంద్రశేఖర్ గారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

5) 139వ మేడే సందర్భంగా మన సర్కిల్ యూనియన్ కార్యాలయంలో ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను మన సర్కిల్ అధ్యక్షులు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎ.పి. సర్కిల్ కార్యదర్శి గారైన కా॥ నాగేంద్ర బాబు, వైజాగ్ జిల్లా కార్యదర్శి కా॥ చక్రవర్తి మరియు కా॥ టి. దుర్గారావు, జిల్లా కార్యదర్శి ఖమ్మం గార్లు హాజరైనారు. అదే రోజున బి.ఎస్.ఎన్.ఎల్. భవన్‌లో మన యూనియన్ జెండాను మన కేంద్ర కార్యదర్శి గారైన కా॥ చందేశ్వర్ సింగ్ గారు, హైదరాబాద్ జిల్లా కార్మికులతో కలిసి ఎగురవేశారు. ఇదే కాకుండా అన్ని జిల్లా కేంద్రాలలో కూడా మన క్రామెడ్లు మేడే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినారు. వారందరికీ సర్కిల్ యూనియన్ విప్లవాభివందనములు తెలియజేస్తున్నది.

6) తేది. 01-05-2025న సర్కిల్ కార్యదర్శి గారి మనుమరాలి వివాహం సిద్దిపేటలో జరిగింది. ఈ శుభకార్యానికి అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు, ప్రత్యేకించి మన కేంద్ర కార్యదర్శి, సర్కిల్ అధ్యక్షులు, విజయవాడ జిల్లా కార్యదర్శి, విశాఖపట్నం జిల్లా కార్యదర్శి గార్లు సహృదయంతో హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. వీరందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

7) ఈ మధ్యలో సి.ఎస్.సి.లు ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥8.00 గం॥ల వరకు పనిచేయాలని సూచించారు. కానీ వాస్తవంగా ఎన్ని సి.ఎస్.సి.లను బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగస్తులు నడిపిస్తున్నారు తెలియజేయలేదు. అదే విధంగా ఎన్ని సి.ఎస్.సి.లను ప్రైవేట్ వారు నడిపిస్తున్నారన్నది కూడా తెలియజేయలేదు. దీని వల్ల అందరిలో అనుమానాలు వస్తున్నాయి. మరియు వీటిని ఎలా నడిపించాలి అనే దానిపై గైడ్‌లైన్స్ ఇవ్వనిచో చాలా ఇబ్బందిగా వుంటుంది. అందుకే మన కేంద్ర యూనియన్ సంబంధిత అధికారులతో చర్చలు జరుపుచున్నారు. చర్చల వివరాలు రాగానే తెలియజేయగలము.

భవదీయుడు,

విప్లవాభివందనములతో...

(కా॥ ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి, ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ

ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.

Scanned With Scanner App Lite